# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

## సంగ్రహం

73వ రాజ్యాంగ సవరణ చట్టము గ్రామీణ నీటి సరఫరా శాఖకు సంబంధించిన అధికారాలు, బాధ్యతలను పంచాయితీరాజ్ సంస్థలకు బదలాయింపు – ఉత్తర్వులు జారీ

**పంచాయితీరాజ్ & గ్రామీణాభివృద్ధిశాఖ (ఆర్‌డబ్ల్యుఎస్ 1)**

**జి.ఓ.ఎమ్.ఎస్ నెం.569** **తేది: 22.12.07.**

**ఉత్తర్వు:**

గ్రామీణ ప్రాంతాలలో వుండే లక్షలాది ప్రజల అవసరాలను తీర్చడానికి దోహదం చేసే విధంగా పంచాయితీరాజ్ సంస్థలను పునరుజ్జీవన, బలోపేతం చేయుటకు 73వ రాజ్యాంగ చట్టం నిర్దేశిస్తుంది. ఈ లక్ష్యసిద్ధికై 73వ రాజ్యాంగ సవరణ చట్టం అధికారాలను, బాధ్యతలను పంచాయితీరాజ్ సంస్థలకు బదలాయించే వీలు కల్గిస్తుంది. దీని ద్వారా ఇవి స్వయం పరిపాలక స్థానిక సంస్థలుగా ఈ క్రింది విషయాలలో పని చేయగలుగుతాయి.

ఎ) సామాజిక న్యాయం, ఆర్థికాభివృద్ధిల కొరకు ప్రణాళికల రచన

బి) 11వ షెడ్యూలులో పొందు పరచిన అంశాలకు సంబంధించిన ఆర్థికాభివృద్ధి మరియు సామాజిక న్యాయం కొరకు ఉద్దేశించిన పథకాల అమలు

2) రాజ్యాంగంలోని స్ఫూర్తిని ప్రతిబింబించే విధంగా ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ 1994 చట్టం చేయబడింది (1994 సం॥లోని 13వ చట్టం). పంచాయితీరాజ్ సంస్థలకు అధికారులను బదిలీ చేసే బ్లూ ప్రింట్ ప్రణాళిక చేయుటకై భారత ప్రభుత్వ పంచాయితీరాజ్ మంత్రిత్వశాఖ 7 రౌండ్ టేబుల్ సమావేశాలను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంలో ప్రప్రథమంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సబ్‌సిడియారిటి సూత్రం క్రింద పంచాయితీరాజ్ సంస్థలకు బదలాయించవలసిన 10 ప్రధాన శాఖలకు సంబంధించిన అంశాలను ఆయా సంస్థలు నిర్వహించు విధుల ఆధారంగా గుర్తించింది.

3) సంబంధితశాఖల ప్రస్తుత వ్యవస్థ పని తీరును సమీక్షించుటకు మరియు యాక్టివిటిమ్యాపింగ్ ఆధారంగా పంచాయితీరాజ్ సంస్థలకు బదిలీ చేయవలసిన అధికారాలు, విధులు,బాధ్యతలకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయుటకు పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఒక టాస్క్‌ఫోర్స్‌ను కూడా ప్రభుత్వం ఏర్పాటుచేసింది.

టాస్క్‌ఫోర్స్ కమిటీవారి సిఫార్సులను పరిశీలించుటకై మంత్రులతో కూడిన ఒక ఉపసంఘాన్ని కూడా

ఏర్పాటుచేసింది. ఈ మంత్రివర్గ ఉపసంఘం టాస్క్‌ఫోర్సు కమిటీ చేసిన సిఫారసులను ఆమోదించినది.

**<u>బదిలీచేయవలసిన అంశాలు:</u>**

4) టాస్క్‌ఫోర్స్ సాఫారసులను ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత గ్రామీణ నీటి సరఫరా శాఖకు సంబంధించి క్రింద తెల్పిన అంశాలను పంచాయితీరాజ్ సంస్థలకు బదలాయించడమైనది.

- గ్రామీణ నీటి సరఫరా ఇంజనీరింగ్‌శాఖ వారి సహకారముతో గ్రామీణ నీటిసరఫరా పథకముల నిర్వహణ
- క్రొత్త త్రాగునీటి పథకాల ప్రణాళికలు తయారు చేయుటలో పాల్గొనుట
- ఇంటి కనెక్షన్లు ప్రోత్సహించుట.
- ఆర్యోగము-పరిశుభ్రత మరియు రక్షిత త్రాగునీటిపై శిక్షణా కార్యక్రమాలు సెమినార్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడము.
- నీటి పరీక్షల నివేదికలను సమీక్షించి త్రాగునీటి నాణ్యతను పర్యవేక్షించుట
- సంపూర్ణ పారిశుధ్యపథకము యొక్క ప్రణాళికలు తయారు చేయుట, అమలు చేయుట మరియు పర్యవేక్షించుట.

5) పంచాయితీరాజ్ సంస్థలు వాటికి బదలాయించిన అంశాలకు సంబందించి వార్షిక ప్రణాళికలు తయారుచేసి ఆమోదించాలి. వివిధ స్థాయిలలో పంచాయితీరాజ్ శాఖలకు కేటాయించిన విధులను అనుబంధంలో చూపడమైనది. గ్రామీణ నీటిసరఫరా పథకము మరియు పారిశుద్య కార్యకలాపముల అమలు మరియు నిర్వహణ పద్దు క్రింద సంవత్సరానికి రూ॥310 కోట్లు పంచాయితీరాజ్ సంస్థలకు బదలాయించుట జరుగుచున్నది. ఈ మొత్తము ప్రాధాన్యతలను బట్టి మారుచుండును.

**<u>నిధుల విడుదల:</u>**

6) ఆర్థికశాఖ వారు సంబంధిత శాఖాధిపతుల పేరుతో బడ్జెట్ జారీచేయు ఉత్తర్వులను పంపుతారు. పంచాయితీరాజ్ సంస్థల కార్యకలాపాలకు అవసరమైన నిధులలో రాష్ట్ర ప్రభుత్వ వాటాను సంబంధిత పంచాయితీరాజ్ సంస్థల పి.డి అకౌంట్స్‌కు సర్దుబాటు చేస్తారు. గ్రామీణ నీటి సరఫరా పథకముల అమలు మరియు నిర్వహణ క్రింద నిధులు సంబందిత అసిస్టెంట్ ఇంజనీరు/అసిస్టెంట్ ఎక్జిక్యుటివ్ ఇంజనీర్ వారి

కౌంటర్ సంతకము చేసిన తర్వాత విడుదల చేయబడును.

**అకౌంటింగ్ మరియు ఆడిటింగ్:**

7) బదిలీ చేయబడిన నిధుల వినియోగం,జవాబుదారీతనం, ఆడిటింగ్, రికన్సిలియేషన్‌ను చేయించుట పంచాయితీరాజ్ సంస్థల బాధ్యత. నిధుల వినియోగానికి సంబంధించిన వినియోగపత్రమును పంచాయితీరాజ్ సంస్థలు సంబందిత శాఖకు సమర్పించాలి. బదిలీ చేయబడిన అంశాలకు సంబంధించిన నిధుల అకౌంట్‌ల నిర్వహణ, వగైరా అన్నీ కూడా ఈ క్రింద తెలిపిన ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం తయారుచేసుకోవాలి. ( G.O.Ms.No172 PR&RD (Accounts.1) Dept, dt: 16.05.05 A.P Academy of Rural Development)

8) పంచాయితీరాజ్ సంస్థలు నిర్వహించవలసిన ఈ రకమైన అకౌంట్‌ల నిర్వహణ & ఆడిటింగ్ రీకన్సీలియేషన్ మొదలైన అన్ని అంశాలకు సంబంధించిన సామర్థ్య పెంపుదల బాధ్యతను ఎపి.అకాడమి ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ (అపార్డు) చేపడుతుంది.

9) పంచాయితీరాజ్ సంస్థలకు బదిలీ చేయబడిన కార్యక్రమాలకు సంబంధించి అవసరమైన శిక్షణా సామాగ్రి తయారు చేయుటను సంబందిత శాఖాధిపతి అపార్డ్ కమీషనర్ వారి సమన్వయంతో పంచాయితీరాజ్ సంస్థలను ఆయా రంగాలలో బలోపేతము చేయుటకు చర్యలు చేపడతారు.

10) అనుబంధం '2' లో చూపిన విధంగా బదిలీ అయిన అన్నీ అంశాలకు సంబంధించిన వివరాలను వాటిని అమలుచేసే ఉద్యోగులు సంబంధింత పంచాయితీరాజ్ సంస్థలకు నివేదికలు పంపించవలెను.

**సాధారణ సూచనలు:**

11) పంచాయితీరాజ్ సంస్థలు తనిఖీ చేసి వాటి మెరుగుదలకు సూచించిన అంశాలపై వారు తీసుకున్న చర్య నివేదికలను పంపవలసిన బాధ్యత ఆయా శాఖాధిపతులకు ఉంది. గ్రామీణ నీసటి సరఫరా శాఖకు సంబంధించిన కార్యకలాపాలను సమీక్షించుటకు, తనిఖీ మరియు పర్యవేక్షించుటకు పంచాయితీ రాజ్ సంస్థలకు అధికారము కలదు.

12) లబ్దిదారులకు, సర్వీస్ శాఖలకు మధ్య మెరుగైన సమన్వయం సంబంధాలను పెంపొందించుటకు సేవల సమర్థంగా అందుబాటులో ఉంచుటకు కీలకమైన లోటుపాట్లను భర్తీ చేయుటకు పంచాయితీరాజ్ సంస్థలు కృషి చేయాలి.

13) అమలులో ఉన్న అన్ని సూచనలను, ఉత్తర్వులను తెలుగులో తర్జుమా చేసి ఎన్నికైన ప్రతినిధులకు పంపిణీ చేయాలి.

14) పై శాఖాదిపతి వారు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవలసిందిగా కోరడమైనది.

(ఆంధ్రప్రదేశ్ గవర్నర్ వారి ఉత్తర్వు ప్రకారం)

**అజయ్ మిశ్ర**

**ప్రభుత్వ కార్యదర్శి**

- పంచాయితీరాజ్‌శాఖ కమీషనర్, హైదరాబాద్
- ఇంజనీర్ - ఇన్ - చీఫ్(ఆర్ డబ్ల్యు ఎస్), హైదరాబాద్
- జిల్లా కలెక్టర్‌లకు
- ప్రధాన కార్యనిర్వహక అధికారులు, పంచాయితీరాజ్ శాఖ, ఆ.ప్ర
- సూపరిండంట్ ఇంజనీర్లు(ఆర్ డబ్ల్యు ఎస్), ఆ.ప్ర
- అకౌంటెంట్ జనరల్, ఆ.ప్ర, హైదరాబాద్
- కమీషనర్, ముద్రణ, స్టేషనరీ & స్టోర్స్ పర్చేజ్, హైదరాబాద్ (ఈ ప్రతిని ఈ శాఖ వారు 200 కాపీలు ముద్రించి అన్ని శాఖలకు సరఫరా నిమిత్తం)

కాఫి:

- ఆర్థిక శాఖ (ఇయక్స్‌పిఆర్. పంచాయితీరాజ్ & గ్రామీణాభివృద్ధి)
- పంచాయితీరాజ్ & గ్రామీణాభివృద్ధి (మండల్ - ।)శాఖ
- ప్రిన్సిపల్ కార్యదర్శి, ముఖ్యమంత్రి కార్యాలయం
- ప్రైవేట్‌కార్యదర్శి టు మినిష్టర్, గ్రామీణ నీటి సరఫరా
- ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, పంచాయితీరాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ
- ప్రైవేట్‌కార్యదర్శి టు ప్రభుత్వ కార్యదర్శి, (గ్రామీణ నీటి సరఫరా), పంచాయితీరాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ
- పి ఎ టు ప్రభుత్వ అదనపు కార్యదర్శి, పంచాయితీరాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ

- ప్రైవేట్‌కార్యదర్శి టు ఆ.ప్ర ప్రభుత్వాదీన కార్యదర్శి, పంచాయితీరాజ్ & గ్రామీణాభివృదిశాఖ
- ప్రైవేట్‌కార్యదర్శి టు ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ, (RD), పంచాయితీరాజ్ & గ్రామీణాభివృదిశాఖ
- ప్రైవేట్‌కార్యదర్శి టు ఆ.ప్ర ప్రభుత్వ కార్యదర్శి ( ), పంచాయితీరాజ్ & గ్రామీణాభివృదిశాఖ
- పి ఆర్ & ఆర్ డి (మండల్-1/సాధారణ/ఓ పి-1) శాఖ
- ఎస్ ఎఫ్ / ఎస్ సి ఎస్